


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 06 సెప్టెంబర్ 2025

పేజీలు - 08


# గురువుకు.. పట్టం!

- ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు
- 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది : కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- ఉపాధ్యాయులు మూడు కోణాల విధానంలో బోధించాలి






కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్

గురుపూజోత్సవ వేడుకలు కడప జిల్లాలో ఘనంగా నిర్వహించారు. గురువుకు పట్టం కట్టారు. 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. వారికి దుశ్శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ముద్ర అకాడమీ బృందంచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శుక్రవారం కలెక్టరేట్లోని సభా భవన్ హాల్లో మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రామచంద్రా రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.

2లో

ఈసందర్భంగా ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మూడు కోణాల విధానంలో (అండర్ స్టాండింగ్, ఇంటరాక్షన్, ప్రాక్టికల్ నాలెడ్జ్) పాఠ్యాంశాలను బోధించాలనీ సూచించారు.

# అదృశ్యమైన వృద్ధ దంపతుల మృతదేహాలు లభ్యం

4లో









## జిఎస్టి స్లాబుల తగ్గింపు పేదలకు వరం

5లో




## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భముగా అయన ఉపాధ్యాయ వృత్తి నుండి భారత దేశ ఉపరాష్ట్రపతిగా అయన దేశానికి అందించిన సేవలకు గుర్తుగా ఆ మహనీయుని స్మరించుకోవడం కోసం ఆ మహనీయుని జన్మదినమైన సెప్టెంబర్ 05 ను ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రతి సంవత్సరం జరుపుకోవడం అనావాయితీ గాను కలసపాడు మండలం కరణంవారిపల్లె గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో గొప్పగా జరుపుకొన్నామని బత్తుల భద్రయ్య గ్రామ ప్రజలు కొనియాడారు. ఎందుకంటే జూన్ నెలలో టీచర్ల బదిలీల్లో మాగ్రామానికి గానుగపెంట రమణారెడ్డి ఉపాధ్యాయుడు వచ్చినారు. ఈయన వచ్చేసరికి పాఠశాల లో నలుగురు విద్యార్థులు మాత్రమే వున్నారు. గ్రామంలో ప్రతివిద్యార్థి వున్న కుటుంబాన్ని కలిసి తల్లిదండ్రులకు మీపిల్లలకు ప్రయివేటు పాఠశాలలకన్నా మిన్నగా మీ గ్రాములోనే ప్రభుత్వం మీ కొరకు కట్టించిన పాఠశాలలోనే మంచి విద్యా బోధన చేస్తానని ఒప్పించి సుమారు 28 మంది విద్యార్థులను తయారు చేసి, విద్యార్థులలో మమేకమై విద్యను బోదించడం అందరిని ఆకట్టుకుంది. అందుకు పాఠశాల కూడా దాతల సహాయంతో రమణా రెడ్డి తనదైన శైలిలో అద్భుతంగా, నామమాత్రంగా వున్న మరుగుదొడ్ల ను మరమ్మతులు చేయించి, పిల్లలకు ఆడుకోవడానికి ఆటవస్తువులు, ఉయ్యాలలు జారుడు బండలాంటిది, గుండ్రంగా తిరిగే కుర్చీలు, పచ్చిక మైదానం అనేక విధముగా తీర్చిదిద్దినాడు. ఈ పాఠశాల ఉపాధ్యాయుడు రమణారెడ్డి ను, మరియు, ఈ గ్రామ విశ్రాంత ఉపాధ్యాయుడు జక్కా వెంకటసుబ్బయ్య ను ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు నాయకులు పి.రమణారెడ్డి గ్రామ నాయకుడు బత్తుల భద్రయ్య కలిసి సన్మానించి విద్యార్థులకు మిట్టాయిలు పంచి పండుగగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురువుకు పట్టం!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశ్వగురువులందరికీ ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.నా జీవితాన్ని తీర్చిదిద్దటంలో ముఖ్యపత్రపోషించిన శ్రీరామానుజాచార్యులు, పట్టాభి, హనుమంతు గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశం యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తారన్నారు. ప్రపంచం మొత్తం దేశం వైపు చూస్తోందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువుగా అవతరించినదన్నారు.ప్రాథమిక విద్యలో చాలా అభివృద్ధి జరగాలన్నారు. ప్రాక్టికల్ అంశాలను జోడించి విద్యార్థులకు పాఠశాలలో బోధించాలన్నారు.ప్రపంచలోనే అత్యంత ఉత్తమ విద్యా విధానం ఫిన్లాండ్ దేశంలో ఉందని అక్కడ హెూలిస్టిక్ పద్ధతిలో బోధిస్తారన్నారు.అదే విధానాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో హెూలీస్టిక్ పద్ధతిని తీసుకురావడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతోపాటు లీడర్ షిప్ క్వాలిటీస్ నేర్పించాలన్నారు.పిల్లలతో ఎమోషనల్ గా ఉండాలన్నారు.విద్యార్థులు ఇన్స్పైర్ అయ్యే విధంగా చదువులతో పాటు విజ్ఞాన యాత్రలు నిర్వహించి ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించాలన్నారు.

ఉత్తమ పౌరులను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఒక ఉపాధ్యాయుడు విధి నిర్వహణలో పొరపాటు చేస్తే దాని ప్రభావం మొత్తం సమాజంపై ఉంటుందన్నారు. అందువల్ల ఉపాధ్యాయులపై సామాజిక బాధ్యత ఎంతో ఉందని అన్నారు. ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే నేడు సమాజంలో ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు ఉపాధ్యాయులు తమ ఉత్తమ ప్రవర్తనతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. సత్యం, ఉత్తమ ప్రవర్తన, ఆదర్శనీయమైన నడత ఉపాధ్యాయులు అలవాటు చేసుకోవాలని సూచించారు. మంచి సమాజాన్ని, గొప్ప భారత దేశాన్ని నిర్మించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయుల మార్గదర్శకులని కొనియాడారు. విద్యార్థులను మంచి దారిలో నడిపించే బాధ్యత వారి చేతిలోనే ఉందని స్పష్టం చేశారు. నేటి సమాజ పోకడలను దృష్టిలో పెట్టుకొని, ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.

**ఉపాధ్యాయుడిగా పని చేసిన అనుభవం మర్చిపోలేను..**

ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...15 సం క్రితం 2సం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసిన రోజులు మరిచిపోలేనన్నారు. పిల్లల భవిష్యత్ ను తల్లిదండ్రులు టీచర్స్ లో పెడుతున్నారన్నారు. కాబట్టి పిల్లల జీవితాలను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలన్నారు. గురువులు నేర్పించిన విద్య,




విలువలు ఎంతో గొప్పవన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించి ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా ఉపాధ్యాయులు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా వారిని కోరారు.

విద్యార్థుల పట్ల గురువు పాత్ర గొప్పది..

ఎమ్మెల్సీలు మాట్లాడుతూ... తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత పిల్లల క్రమశక్షణ, ఎదుగుదల అభివృద్ధి వంటి బాధ్యతలు గురువులు తీసుకుంటారన్నారు. ఆదిమ కాలం నుంచి గురువు పాత్ర గొప్పది అన్నారు. ప్రతి రంగంలో అజ్ఞానాన్ని ప్రారదోలి విజ్ఞానాన్ని అందించడంలో గురువుల పాత్ర ముఖ్య మైనదన్నారు.కేంద్ర రాష్ట్రప్రభుత్వ విద్యకు అధ్యధిక ప్రాధాన్యత నిస్తున్నాయన్నారు.విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరుతుంటే,మన రాష్ట్రంలో దాదాపు 36 లక్షల మంది ప్రవేటు స్కూలు లలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషిచేసి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించి నో వేకెన్సీ బోర్డులు పెట్టే విధంగా పనిచేయాలని సూచించారు.ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం పథకాలకు ప్రముఖుల పేర్లు పెట్టీ వారికి గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు.అందులో భాగంగా మధ్యాహ్నం భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం జరిగిందన్నారు.ఉపాధ్యాయులు ట్రైనింగ్ లలో పాల్గొనాలన్నారు.ఉపాధ్యాయ బదిలీ లలో పారదర్శకంగా చేపట్టామన్నారు.జిల్లాలో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా స్మార్ట్ కిచెన్ ప్రారంభించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఇందుకు జిల్లాలో ప్రత్యేక చొరవ చూపిన జిలా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ఉపాధ్యాయుల భర్తీ చేయడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు,విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్,జిల్లా విద్యాశాఖాధికారి శంషుద్దీన్,సర్వ శిక్ష అభియాన్ నిత్యానంద రాజు,జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి హాజరతయ్య, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ అధికారులు,, తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త సూచనలు ప్రపంచానికే దిశా నిర్దేశం

ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలన్నదే ప్రవక్త ఆదేశం



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మహమ్మద్ ప్రవక్త ఆయన జీవిత కాలంలో చేసిన సూచనలు, మార్గ దర్శకాలు ప్రపంచానికే దిశా నిర్దేశంగా ఉన్నాయని ముస్లిం సోదరులు పేర్కొన్నారు. శుక్రవారం మొహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచంలోని ముస్లింలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో మీలాదున్నబీ పండుగ నిర్వహించు కుంటున్నారని తెలిపారు. ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని దువ్వూరులో మసీదు నుంచి ముస్లింల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మసీదునుంచి ముస్లిం సోదరులు మరియు పట్టణంలోని ముస్లిం సోదరులు చిన్నారులు అందరూ కలిసి ప్రవక్త పై నినాదాలు చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ముందుగా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా శాంతి కపోతాలను ఎగురవేసి ప్రవక్తపై నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రారంభించారు. మహమ్మద్ ప్రవక్త 1500వ పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవిత కాలంలో చేసిన మహిమలు మరియు మంచి సూక్తులు ప్రజలకు వివరించారు. అలాగే ఆయన సూచనల మేరకు ప్రపంచంలోని ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ 5 పూట్ల నమాజు చేయడం, రంజాన్ మాసం లో ఉపవాసాలు పాటించడం, ప్రతి ఒక్కరితో సోదర భావంతో మెలగాలని ప్రతి ఒక్కరిని తమ తోబుట్టువుల లాగా భావించి ఆదుకోవాలని సూచించారన్నారు. మహమ్మద్ ప్రవక్త తన జీవిత కాలంలో చూపించిన మహిమలు, ప్రపంచ మానవాళికి అందించిన సూచనలపై ప్రసంగించారు. అనంతరం ఈ శాంతియుత ర్యాలీ గ్రామం పురవీధుల గుండా మసీదు వద్దకు చేరుకుంది. మసీదు వద్ద ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకుని భక్తులందరికీ అల్పాహార విందును దువ్వూరు పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు రాంబాబును మైనార్టీ యూత్, దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహారానికి చిరునామాగా - చంద్రశేఖర్ రెడ్డి వెజ్ హోటల్

ప్రారంభోత్సవంలో - పుత్తా నరసింహారెడ్డి..





**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఏ ఓబాయపల్లి బస్టాండ్ సమీపంలో నూతనంగా ప్రారంభమైన చంద్రశేఖర్ రెడ్డి వెజ్ హోటల్ శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది, ఈ కార్యక్రమానికి హెూటల్ యాజమాన్యం గడికోట సుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హెూటల్‌ను ప్రారంభించారు, ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా మరింత ప్రాముఖ్యత పొందుతోంది అన్నారు, అలాంటి సమయాల్లో ప్రజలకు శుద్ధమైన, రుచికరమైన, వెజిటేరియన్ ఆహారం అందించాలనే సంకల్పంతో నూతనంగా చంద్రశేఖర్ రెడ్డి హెూటల్ ను ప్రారంభించిన గడికోట సుబ్బారెడ్డిని అభినందిస్తున్నాను ఇది స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు ఒక మంచి ఆహార కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు, ఈ హెూటల్‌లో ప్రతి రోజు మూడు సమయాల్లోనూ వెజిటేరియన్ ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుంది, అన్ని రకముల టీ కాఫీలు, ఉదయం టిఫిన్ ఐటెమ్స్ మధ్యాహ్నం భోజనం వంటివి సంపూర్ణంగా రాత్రి భోజనం చపాతీతో పాటు కర్రీలు అందుబాటులో ఉంటాయి, మెయిన్ రోడ్డుపై సులభంగా చేరుకునే విధంగా ఈ హెూటల్ వల్లూరు మండలంలో బస్టాండ్‌కు సమీపంగా, మెయిన్ రోడ్డుపై నెలకొనడంతో స్థానికులు, ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇదొక అందుబాటులో ఉండే హెూటల్‌గా నిలవనుంది ప్రారంభ రోజే విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు, హెూటల్ నిర్వాహకులు గడికోట సుబ్బారెడ్డి మాట్లాడుతూ హెూటల్ లాభాల కోసం కాదని, ప్రజలకు ఆరోగ్యకరమైన శుద్ధ ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించామని పేర్కొన్నారు, ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు హెూటల్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు..

## సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు



కలసపాడు మేజర్‌న్యూస్ : మండలంలోని. గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ సచివాలయ ఏఎన్ఎం లకు మురికి గుంతలో ఉన్న చోట మరియు గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ ఆబెట్ ను శల్లించాలని ఆదేశించడం జరిగింది ఎగువ తంబళ్లపల్లె సచివాలయ ఏఎన్ఎం షాహిని సర్పంచి సంజీవ్ రాజు కు తెలియపరచగా ఆయన స్పందించి సింగరాయపల్లెలోని సచివాలయ ఏఎన్ఎం షాహిని ఆశ వర్కర్ సుమతి ఆధ్వర్యంలో ఫైడే డ్రై డే ప్రోగ్రాంలో బ్లీచింగ్ పౌడర్ మరియు అబెట్‌ను చల్లించడం జరిగింది.

## మనిషిని ఋషిగా మార్చే మహా శిల్పి ఉపాధ్యాయుడు

### ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమై, సమాజానికి మార్గదర్శకాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ "మాజీ రాష్ట్రపతి, మహాతత్వవేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయం తిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మన దేశానికి గర్వకారణం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనది. వారి సేవలు చిరస్మరణీయమైనవి" అని పేర్కొన్నారు. అక్షరం నేర్పి-జ్ఞానం కూర్చి, మనిషిని ఋషిగా మార్చే మహాశిల్పి ఉపాధ్యాయుడు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు." భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు.

## తరగతి గది సవాళ్లు అధిగమించాలి

### ఎంఈఓ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు తరగతి గది సవాళ్లు అధిగమించాలని ఒంటిమిట్ట మండల విద్యాధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. పోతుల చిన్న ఓబుల్‌రెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్టు, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్‌టీసీఎస్ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయ వృత్తి పెనుసవాళ్లతో కూడుకుని ఉందన్నారు. విద్యావేత్తలు, సమర్థులైన ఉపాధ్యాయులు కూడా ఈ వృత్తి వద్దనే పరిస్థితి తలెత్తాయన్నారు. సవాళ్లను ఎదుర్కొంటూ సుస్థిర అభివృద్ధి సాధించాలని సూచించారు. ఇంటిలో సమస్యలు, సరైన పౌష్టికాహారం లేని విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు సమయస్ఫూర్తి అవసరమన్నారు. పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. బోధన, మూల్యాంకనాలకు అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. పిల్లల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పోతుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తాను చదువుకోలేదని, అయినా ఏటా గురుపూజోత్సవాన్ని నిర్వహిస్తూ కోల్పోయిన దాన్ని పొందుతున్నానని తెలిపారు. సెల్‌ఫోన్లు వచ్చాక విద్యార్థులు చదువుకోవడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులైనపుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందిస్తున్న వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు థేరేసమ్మ, సుశీల, సుజాత, మమత, డా. జి.వి. సాయిప్రసాద్, సుందర్‌రాజు, మధుసూదన్, శ్యాంసుందర్, వెంకట సుబ్బయ్య, ఎం. కేశవరెడ్డి, శ్రీనివాసులు, నరసింహమూర్తి, శివప్రసాద్, వెంకట నాయుడు, రాజేంద్రలతోపాటు పాత రిమ్స్ వైద్యులు సుమధుర, పర్యాటక ఫోటోగ్రాఫర్ గొబ్బూరి కోటేశ్వరరావు, గంగాధర్‌లను దుశ్శాలువలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు.

## గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రంగనాథుడు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల లోని శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు శుక్రవారం శ్రీ రంగనాథుడు గజవాహనంపై దర్శనం భక్తులకు దర్శనమిచ్చాడు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి ఈవో వెంకటరమణలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సోమయ్య పల్లె కృష్ణ రాజేష్ శర్మ నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణలు చేశారు ఈ కార్యక్రమాల్లో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, బండ్లపల్లె సురేష్ ,బండి వెంకట శేషులు ఉభయ దారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక కడప పట్టణం, అక్కాయపల్లె, సాయిబాబా విద్యాసంస్థలలో ఈ రోజు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాక్రిష్ణ ఒక ఉపాధ్యాయునిగా ఉండి దేశంలోనే అత్యున్నత స్థానమైనటువంటి రాష్ట్రపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషకరం. ప్రతి ఉపాధ్యాయుడు కూడా నవతరానికి తగ్గట్టుగా విద్యార్థులందరికీ విలువలతో కూడిన విద్య సాంకేతిక పరంగా విద్యార్థులను అభివృద్ధి చేయడం తప్పనిసరిగా ఆచరించాలని తెలిపారు. ఈ రోజు తల్లి, తండ్రి తరువాత ఉపాధ్యాయుని స్థానం ఉన్నది. ప్రతి ఉన్నత స్థితిలోకి వెళ్ళిన వ్యక్తి ఉపాధ్యాయులను గుర్తు పెట్టుకొనే విధంగా మనం బోధన ఉండాలని తెలిపారు. తదనంతరం మరో అతిథి స్థానిక కార్పోరేటర్ యం.వి. శ్రీదేవి మాట్లాడుతూ, ఈనాటి పిల్లలే రేపటి భావిభారత పౌరులు కాబట్టి ప్రతి విధ్యార్థిని సమాజానికి ఉపయోగపడే విధంగా తయారుచేసే బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా విద్యాసంస్థల వైస్ చైర్మన్ " యం.వి. సాయిసుధీర్ కుమార్ రెడ్డి" మాట్లాడుతూ సర్వేపల్లి రాధాక్రిష్ణ నీ గుర్తు చేసుకుంటూ, గురువుల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. తదనంతరం రిటైర్డ్ డి.ఇ.వో. భాషాని ఘనంగా సన్మానించడం జరిగినది. అలాగే ఉపాధ్యాయులందరికీ కూడా యాజమాన్యం బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధులపై ప్రతి పౌరుడు జాగ్రత్తలు పాటించాలి

### సబ్ - యూనిట్ అధికారులు టి. నరసింహా రెడ్డి, ఐ. సుబ్బరాయుడు,



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రతి పౌరుడు జాగ్రత్తలు పాటించాలని బద్వేల్ సబ్ - యూనిట్ అధికారులు టి.నరసింహా రెడ్డి, ఐ.సుబ్బరాయుడు తెలిపారు. బద్వేల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, టి.జి.పల్లి, పరిధిలోని, వీరపల్లి, గ్రామసచివాలయం,వెంకటాద్రినగర్, రామాఆంజనేయనగర్‌లో ఆశా, ఏఎన్‌ఎంలచే ఇంటింటి, లార్వల్ మరియూ ఫీవర్ సర్వే, చేయించి, ముందు జాగ్రత్త చర్యగా,దోమకాటుకు గురికాకుండా ప్రజలు అందరుకూడా దోమ తెరలు, వాడాలని, జాతీయ కీటక జనిత వ్యాధులపై, అవగాహన కల్పించడం జరిగింది, టి. నరసింహా రెడ్డి, ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాతూ ప్రతి శుక్రవారం, ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని, సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు కూడా అవగాహన కల్పించి, లార్వాలను అదుపు చేసే పద్ధతులను, తెలియ చేయాలని, దోమల నియంత్రణ, ప్రజలందరి భాగస్వామ్యం తోనే అదుపు చేయగలుగుతామని, వైద్య సిబ్బందికి తెలిపారు. తదుపరి, ఐ. సుబ్బారాయుడు, సబ్ - యూనిట్, ఆఫీసర్, ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, మొదలగు, దోమలు, వాటి రకాలు, ఏఏ దోమ ఏ టైంలో కుట్టేది, ఏ దోమ కుట్టితే, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, రకాల జ్వరాలు వచ్చేది, ప్రజలకు, విశ దీకరించడం జరిగింది. స్థానిక, డిప్యూటీ, హెల్త్ ఎడ్యుకేషనల్ అధికారి, బి. యంగయ్య, గారు, ఆశా కార్యకర్తలకు, ఏఎన్‌ఎంఎస్. ఎంపిహెచ్‌ఎలకు ప్రతినిత్యం గ్రామాలపై పర్యటన చేసి, ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎవ్వరికి ప్రజలకు, వైద్య పరంగా ఇబ్బంది కలగకుండా, చూడాలని, ఎటువంటి జ్వరాలు వచ్చిన, ఆలస్యం చేయకుండా, పిహెచ్‌సి కి పంపాలని, ఈ సీజన్లోలో, ఆరోగ్య సిబ్బంది అందరూ కూడా అప్రమత్తం గా ఉండి, ప్రజలకు సేవాలాందించాలని తెలియచేసారు, ఈ కార్యక్రమంలో, హెల్త్ అసిస్టెంట్స్, జనార్ధన్ రావు, వెంకటసుబ్బయ్య, నాగేశ్వర రావు, ఏఎన్‌ఎం దీపిక, ఆశా సౌజన్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వపెన్షనర్స్ కార్యాలయం లో శుక్రవారం ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. పెన్షనర్లు, ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డిల నాయకత్వంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, రాష్ట్రపతిగా అయన సేవలను మననం చేసుకొని, అనంతరం గురుపుజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక ఉపాధ్యాయునిగా ఉండి భారతదేశ అధ్యక్షులుగా ఎదిగిన సర్వేపల్లి అడుగుజాడలలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని రామ్మూర్తి నాయుడు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, ముఖ్య మంత్రి అయినా, ప్రధాన మంత్రి అయినా ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోనే ఆ స్థాయికి ఎదుగుతారన్నారు. గానుగపెంట హనుమంతరావు, తుపాకుల నారాయణ, యమ్మనూరు వెంకటయ్య, రాధాకృష్ణ,పార్వతమ్మ, చెంచిరెడ్డి తదితరులు ఉపాధ్యాయ దినోత్సవ ప్రాశస్త్యము గురించి వివరించారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి రిటైర్ అయి నేటికీ వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులను పెన్షనర్స్ సంఘం తరపున సన్మానించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, వెంకటరెడ్డి, గౌస్ మొహిద్దీన్, చెంచిరెడ్డి,జాఫర్, ఉపాధ్యాయులు అకేపాటి సుబ్బరాయుడు, పార్వతమ్మ,రామకృష్ణ, వెంకటసుబ్బయ్య, కమాల్ బీ, సుభాన్, వెంకటసుబ్బయ్య,పెన్షనర్స్ కు అన్నివిధాలా నిరంతరం అందుబాటులోవుండి, సేవలు అందిస్తున్నవిశ్రాంత అధ్యాపకులు బహదూర్‌ను, ఉపాధ్యాయులకు విశేష సేవలందించిన విశ్రాంత ఉపవిద్యాధికారి నాగముని రెడ్డి ని ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ పంచాయతీ అధికారి నాగరత్నాచారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## జెడ్‌పీ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న లిపోచంరెడ్డి పద్మనాభరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యారంగ అభివృద్ధికి చేసిన కృషి, పదవ తరగతి ఫలితాల్లో సాధించిన విశిష్ట విజయాలు, ఆధునిక లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు, పాఠశాలలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి సేవలను గుర్తించిన కడప జిల్లా విద్యాశాఖ అధికారులు ఆయనను సన్మానించారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్.పీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ల ప్రత్యేక కార్యక్రమంలో బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్ర, జయప్రకాశ్ రెడ్డి, సూర్యచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘనత సింహాద్రిపురం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

NAME CHANGE

SYED MOHAMMAD GOUSE (New Name), in my Wife SYED RAHAMATHUNNISA Passport No.R7204057, residing at D.No. 2/937-3-4, Sri Hari Rao Street, Kadapa, YSR Kadapa District, A.P-516001, and his name has been changed to SYED MOHAMMAD GOUSE (New Name) previously called MOHAMMAD GOUSE SHAIK (Old Name).

## మల్బోత్ర మరెన్నో పదవులు పొందాలి

డైరెక్టర్ మల్బోత్రాను సన్మానించిన టిడిపి ముస్లిం నాయకులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ మైదుకూరు నియోజక ఇంచార్జీ మల్బోత్రా ను రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గా పదవి చేపట్టిన సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, నియోజకవర్గ తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు తాహిర్ హుస్సేన్ హుస్సేన్ సాలు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు నాయబ్ రసూల్ తాహిర్ హుస్సేన్, హుస్సేన్ సా, మాట్లాడుతూ మల్బోత్రా కూటమికి చేసిన సేవకు ఫలితంగా పార్టీ గుర్తించి రాష్ట్రస్థాయి డైరెక్టర్ పదవి ఇచ్చి గౌరవించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కు పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మల్బోత్రా మరిన్ని గొప్ప పదవులు పొంది మైదుకూరు వాసిగా రాష్ట్రం లో గొప్పపేరు సంపాదించాలని మేము కోరుకుంటున్నామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిపెంట ఇస్మాయిల్, చాపాడు అక్బర్ సలీం, మైదుకూరు పాలమాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురువులకు జన విజ్ఞాన వేదిక సన్మానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** విద్యారంగంలో అంకితభావంతో కృషి చేస్తూ, విద్యార్థుల్లో జ్ఞానార్జన తపనను, సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన ఉత్తమ ఉపాధ్యాయులు, భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయులని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, అధ్యక్షులు సమీర్ భాష లు అన్నారు.నగర కమిటీ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి జనవిజ్ఞాన వేదిక గౌరవ సలహాదారులు పిల్లా కుమారస్వామి రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో గురుపూజోత్సం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి చదువుల కోసం చదువుల తల్లిగా మారి ఆమె చేసిన కృషిని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని గురుపూజోత్సవ దినోత్సవంగా మార్చి మహిళలకు స్ఫూర్తిదాయకంగా చేయాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ పక్షాన జనవిజ్ఞాన వేదిక నాయకులు ఉపాధ్యాయుడు షేక్ ఖాసింవల్లి, యుటిఎఫ్ నాయకులు గోపీనాథ్, జన విజ్ఞాన వేదిక బద్వేల్ మండల అధ్యక్షులు శివప్రసాద్,బి. కోడూరు మండలం మేకవారిపల్లె జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తులసి రామకృష్ణ ,స్కౌట్ మాస్టర్ వెంకటసుబ్బయ్య,భాకరా పేట జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కేశమ్మలను సన్మానించి అభినందనలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిని సన్మానించిన హరిక్రిష్ణ



**కడప టౌన్, మేజర్ న్యూస్:** బిజెపి పార్టీలో రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఇటీవల నియమితులై తొలిసారిగా రడప కు విచ్చేసిన వంగల శశిభూషణ్ రెడ్డి ని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మాచునూరు హరిక్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.కడప జిల్లా కు చెందిన శశి భూషణ్ రెడ్డి సేవలను రాష్ట్ర నాయకత్వం గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వారి సలహాలు,సూచనలు పాటించి జిల్లాలో బిజెపి ని బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ,బిజెపి నాయకులు ప్రవీణ్ కామినేని ,బొమ్మన విజయ్, ఓబులేష్ సి గారు మరియు పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు

## కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కలసపాడు మండలం కన్నం వారి పల్లెలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రమణారెడ్డి, పోరుమామిళ్ల మండలం రామేశ్వరంలో పనిచేస్తున్న రామచంద్ర రెడ్డి మరియు ఇటీవల ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతిచే సిజిసి అవార్డు గ్రహీత పాలకొలను రమణారెడ్డి లను మరియు కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి చైర్మన్ దేశాయి మార్కారెడ్డి లు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ సందర్భంగా. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన రమణ రెడ్డి 26 సంవత్సరాలు కవలకుంట్ల, పులివీడు,ఉప్పలూరు, పిట్టిగుంట,కన్నవారిపల్లి లలో తనదైన శైలిలో విద్య బోధన చేసి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను మెరిట్ స్టూడెంట్స్ గా తీర్చిదిద్దారని, అలాగే పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. పాలకొలను రామచంద్ర రెడ్డి 15 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ఇటీవల తెలుగు తేజం పాలకొలను రమణారెడ్డి నావికాదళంలో పోస్ట్ గార్డ్ గా పనిచేస్తూ తన ప్రాణాలను సైతం లెక్క చేయక ఏడు మంది భారత్ జాలర్లను పాకిస్తాన్ చెర నుండి విముక్తి చేసి, రాష్ట్రపతిచే అవార్డు పొందారని కొనియాడారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా తుపాకుల శ్రీనివాసులు



**బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలం స్థానిక గోవింద మాంబా బాలికల పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న తుపాకుల శ్రీనివాసులుకు ఉపాద్యాయుల దినోత్సవం సందర్భముగా జిల్లా కలెక్టర్ శ్రీధర్,ఎస్పీ అశోక్ , ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, రామచంద్రా రెడ్డి ల నుంచి అవార్డు అందుకున్నారు.బ్రహ్మంగారి మఠం స్థానిక వీరబద్రాపురానికి చెందిన తుపాకుల శ్రీనివాసులు ఎస్‌జిటిగా స్థానిక బాలికల పాఠశాలలో పని చేస్తూ, తమ విది నిర్వహణలో విద్యార్థిని, విద్యారులకు మంచి విద్యాబుద్దులు నేర్పించడమే కాకుండా, తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భముగా తన తోటి ఉపాద్యాయులు, స్నేహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవ సమాజానికి మార్గదర్శకాలు

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు
ప్రత్యేక ప్రార్థనలలో – ఇస్మాయిల్



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం కమలాపురం పట్టణంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది, పట్టణంలో ప్రధాన వీధుల గుండా ఈ ఊరేగింపు ఆకర్షణగా నిలిచింది, ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ చెడుని విడనాడి, సన్మార్గంలో నడవాలన్న సందేశాన్ని మహమ్మద్ ప్రవక్త అందించారు, ఆయన బోధనలు నేడు కూడా సమకాలీన మానవ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి, ప్రపంచంలో శాంతి, సహనానికి ప్రతీకగా ఆయన జీవితాన్ని అంకితం చేశారు అని తెలిపారు, అనంతరం ప్రపంచ మానవ సమాజ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మతపెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సావిత్రమ్మ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో నీ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో ఆర్థిక శాస్త్రం ఉపాధ్యాయురాలుగా సేవలందిస్తున్న పి.సావిత్రమ్మ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును అందుకున్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ సభ భవనంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ల చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సావిత్రమ్మ మాట్లాడుతు నా సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేయడం సంతోషకరమని అన్నారు. ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందని ఆమె తెలియజేశారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన సావిత్రమ్మ ను తోటి ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## అదృశ్యమైన వృద్ధ దంపతుల మృతదేహాలు లభ్యం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక పడమట వీధికి చెందిన ఆవుల వెంకటసుబ్బయ్య(84) ఆవుల నాంచారమ్మ (76)లు 3 రోజుల కిందట అదృశ్యమైన వృద్దుల మృతదేహాలు శుక్రవారం సిద్ధవటం మండలం మాచుపల్లి వద్ద పెన్నా నదిలో లభ్యమైనట్టు చెన్నూరు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల మేరకు ఈ నెల 3వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయిన వృద్ధ దంపతులు తిరిగిరాక పోవడంతో వారి కుమారుడు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో వృద్దుల కుమారుడి ఫిర్యాదు మేరకు వృద్ధుల అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు.సీఐ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వృద్ధ దంపతుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. దంపతులు ఇద్దరు పెన్నా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియడంతో పెన్నా నది ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టడంతో ఈ క్రమంలో శుక్రవారం మాచుపల్లి వద్ద మృతదేహాలు పెన్నా నదిలో లభ్యమైనట్లు తెలియడంతో ఏఎస్ఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది మృతదేహాలను వెలికి తీశారు. సంఘటన స్థలం సిద్దివటం మండల పరిధిలోకి రావడంతో మృతదేహాలను సిద్ధవటం పోలీసులకు అప్పగించారు. మరణంలోని వీడని బంధం అని పలువురు చర్చించుకుంటు న్నారు.వృద్ధుల ఆత్మహత్యతో పడమట వీధిలో విషాదచాయలు అలుముకున్నాయి.





## ప్రతి ఒక్క అధ్యాపకుడు సర్వేపల్లి అడుగుజాడల్లో నడవాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్క అధ్యాపకుడు సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో నడవాలని రాణి తిరుమలేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ ఎల్ తరుణింద్ర శేఖర్, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధ్యాపకుడు సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో నడవాలని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులందరినీ ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఎల్. తరుణేంద్ర శేఖర్ , డైరెక్టర్ సుబ్బరాయుడు ఏవో రాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థినీ విద్యార్థులు ,అధ్యాపకులు అధ్యాపకేత్ర బృందం పాల్గొన్నారు.

## అభివృద్ధిని అటకెక్కించిన టిడిపి నాయకులు తమపై విమర్శలా

### వైసీపీ పట్టణాధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అభివృద్ధిని అటకెక్కించిన టిడిపి నాయకులు తమపై విమర్శవా అని వైసీపీ పట్టణాధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన మాట్లాడుతూ టిడిపి సీనియర్ నాయకులు ఈ.వి. సుధాకర్ రెడ్డి గత వైసీపీ పాలనలో తాము చేసిన అభివృద్ధి గురించి ప్రశ్నించారని మున్సిపల్ పార్కు, టూ టౌన్ పార్క్, స్మార్ట్ స్ట్రీట్, అమృత్ పథకం, నాడు నేడు, మున్సిపల్ రూములు, మున్సిపల్ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి ఆదాయాన్ని పెంచామని వివరించారు. అలాగే కౌన్సిలర్లకు ఎటువంటి స్వేచ్ఛ లేదని, అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి చెప్పినదే చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలలో వీరిరువురే అన్ని కార్యక్రమాలు చేయడంతో పాటు దాదాపు 30 వేల రూపాయల వరకు ఆ కౌన్సిలర్ తో ఖర్చు చేయించారని మాట్లాడారని, మరి గత 15 నెలలుగా మున్సిపల్ పరిధిలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేయని టిడిపి వారు కేవలం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రాగానే 33వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయించి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మిగిలిన టిడిపి నాయకులంతా విచ్చేసి ఆర్భాటంగా నిర్వహించడం, ఈ.వి. సుధాకర్ రెడ్డి కూడా పాల్గొనడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. 2019-24 మధ్య మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పై ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి 2024 జూలై 8న సీఎం ద్వారా విజిలెన్స్ విచారణ కోరారని, ఆ సమయంలో తాము 1155 పనులు చేశామని, ఆ విచారణ నివేదిక ఏమైందో నేటికీ తెలియదన్నారు. తరువాత 2025 మార్చి 20న కూడా ఎమ్మెల్యే బిల్లులు మంజూరు కాని వాటిని పెండింగ్ లో వుంచారని వివరించారు. తమ పాలక మండలి చేసిన అభివృద్ధి తెలపాలన్న ఈ.వి. సుధాకర్ రెడ్డి ఇకనైనా ఇ.వి. సుధాకర్ రెడ్డి అనవసర విమర్శలు మానుకోవాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీలో చేరడం ప్రతిపక్ష నాయకులను విమర్శించడం పరిపాటి అయిందన్నారు. ఆయనను కౌన్సిలర్ మురళీ, బస్సు మురళీ అని కాకుండా పిటిషన్ మురళీ అని ప్రొద్దుటూరు ప్రజలు పేర్కొంటున్నారని విమర్శించారు. ఇకనైనా ఆయన తమ వైస్ ఛైర్మన్ ఖాజా పై విమర్శలు మానుకోవాలని లేని పక్షంలో మురళీ చరిత్ర మొత్తం విప్పుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా - డ్రైవర్‌కు గాయాలు



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని జంగంపల్లి గ్రామ సమీపాన ఒక ఇసుకలోడు ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటన కలకలం రేపింది, స్థానికుల తెలిపిన సమాచారం ప్రకారం, పైడికాలువ క్రాస్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కడపకు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్, అదుపుతప్పి రోడ్డుపై బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడి వారే వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు, ప్రమాదానికి గల కారణాలపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## శ్రీ వైష్ణవి స్కూల్లో గురుపూజోత్సవం

### సమాజంలో గురువుకు ప్రత్యేక స్థానం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పూజ్యులు, గౌరవనీయులు శ్రీ వైష్ణవి పాఠశాల ఫౌండర్ ఆర్ వి రామానుజులు మరియు పాఠశాల కరస్పాండ్ డాక్టర్ ఆర్.వి రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం రామానుజులు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయుని వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, మన భారత పురాణ ఇతిహాసాలు గురువుకు ప్రత్యేక స్థానం కల్పించడం అయినది. ఆధునిక కాలంలో ఈ వృత్తికి ఎంతో ప్రత్యేక స్థానాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ తెచ్చి పెట్టారని తెలిపారు. అలాగే పాఠశాల కరస్పాండ్ డాక్టర్ ఆర్వి రామకృష్ణ మాట్లాడుతూ గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అని తల్లి తండ్రి తర్వాత స్థానం గురువుకే ఇవ్వడం ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. సమ సమాజ నిర్మాణం పాఠశాలలోనే రూపదిద్దుకుంటుందని సర్వేపల్లి రాధాకృష్ణ తెలియపరిచారని, ఆయన జన్మదినాన్ని మనం ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంత గొప్పదో విద్యార్థి దశ కూడ అంతే ముఖ్యం. కావున ఉపాధ్యాయులు విద్యార్థులు మార్గదర్శకంగా ఉంటే విద్యార్థులు తమకు తామే అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించి వారి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జ్ కేశవ రాయుడు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నమిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రజకులపై కొనసాగుతున్న వరుస దాడులు



కడప టౌన్, మేజర్‌న్యూస్: కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని నాగాయలంకలో రజక కులానికి చెందిన వెంకటేశ్ పై టిడిపికి చెందిన మండల బాలవర్ధిన రావు అతని అనుచరులతో కలిసి కులం పేరుతో దూషిస్తూ, బూతు మాటలు తిడుతూ విచక్షణ రహింతంగా కొట్టడంతో స్పృహ కోల్పోయిన అతనిని స్థానికులు ఆయనను హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతున్న వేంకటేష్ ను రజక సంఘం నాయకులు,టూరిజం బోర్డు మాజీ రాష్ట్ర డైరెక్టర్ లోగిడి జయన్న శుక్రవారం అవనిగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించి దాడి చేసిన వివరాలను తెలుసుకుని వారి కుటుంబాన్ని ఓదార్చారు,దాడికి సంబంధించిన వీడియోలు ఫోటోలను చూసి చలించిన జయన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రజకులపై వరుసగా దాడులు జరగడం బాధకరమని కూటమి ప్రభుత్వ పాలనకు ఇది నిదర్శనమని అన్నారు. ఇలా ఒకవైపు చంద్రబాబు నాయుడు రజకుల అభివృద్ధి అనే పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారు కానీ, మరోవైపు అగ్రవర్ణాల వారు రజకులను కుల దూషణలతో దాడులు చేస్తూ రజక జాతిని నిత్యం భయ బ్రాంతులకు గురి చేయడం సరికాదని తెలిపారు. దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు, ఇలాంటి సంఘటనలు రజకులపై జరగకుండా ఆపేందుకు గతంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని రక్షణగా ఉంటామని హమీని సీఎం చంద్రబాబు నేరవేర్చక పోవడం వల్లనే రజకులపై ఇలాంటి దాడులకు కారణాలవుతున్నాయని తెలిపారు.

## జిఎస్టి స్లాబుల తగ్గింపు పేదలకు వరం

### దేశ చరిత్రలో మోడీ సాహసోపేత నిర్ణయం- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి



కడప టౌన్, మేజర్ న్యూస్ : భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తొలిసారిగా పెద్ద ఎత్తున ప్రజలకు పన్నులు తగ్గించడం జరిగిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.కేవలం రెండు విధాలుగానే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ జీఎస్టీ శ్లాబులు ప్రకటించారన్నారు. గతంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పన్ను లు విధించి ప్రజల నడ్డి విరిచే వారన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సర్కార్ ప్రజలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుందన్నారు.సంపన్న వర్గాలు కేవలం 10శాతం మాత్రమేనని మిగిలిన 90 శాతం మంది సామాన్య, మధ్యతరగతి ప్రజలే దేశంలో ఉన్నారన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక సంపన్న వర్గాలు పన్నులు బాగా కడుతున్నారని తెలిపారు. అప్పట్లో ఆర్థిక రంగంలో దేశం 10వ స్థానంలో ఉండగా ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉందన్నారు. పన్ను చెల్లింపు దారులు 66.5 లక్షలు ఉండగా ప్రస్తుతం 1.51 కోట్ల మంది ఉన్నారని తెలిపారు. సంపన్నై వర్గాల నుంచి పన్నులు రాబట్టి పేద ప్రజలకు జీఎస్టీ తగ్గించి మోడీ మేలు చేస్తున్నారని చెప్పారు. జిఎస్టి స్లాబు ల తగ్గింపు పేద ప్రజలకు వరంలాంటిదని అన్నారు .రైతాంగం ,యువత, పేదలు చిన్న పరిశ్రమల దారులు వ్యాపారులు ,మధ్యతరగతి వాళ్లకు జీఎస్టీ తగ్గింపు వల్ల ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి తగ్గించిన జిఎస్టి స్లాబ్ విధానం అమలుకు వస్తుందని తెలిపారు. ప్రజలందరూ దీపావళి పండుగను ఘనంగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఒకే దేశం ఒకే పన్ను విధానాన్ని అమలులోకి తేవడం చరిత్ర అన్నారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాక దేశం ఆర్థిక పురోభివృద్ధిని సాధిస్తుందని వివరించారు. దేశాన్ని అభివృద్ధి చేసినా, ప్రజలకు మేలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఓర్చుకోలేదని అన్నారు .పాకిస్తాన్ ,చైనాకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటే ఆ పార్టీ హర్షిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు బొమ్మన విసయ్, ప్రవీణ్, హరిక్రిష్ణ,ఓబులేసు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ఘన సత్కారం

### విద్యారంగంలో సేవలపై చక్రపాణిరెడ్డికీ ప్రశంస



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి చేతుల మీదుగా స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి కీ ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయు దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ(ఇంటాక్), లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాం డెంట్ బి.చక్రపాణిరెడ్డిని సత్కరించి, ప్రశంసించారు. ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద విద్యా బుద్ధులు నేర్చుకున్న విధ్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడమే గురువులకీ నిజమైన సంతోషమన్నారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు, ఇంటాక్ కన్వీనర్ కె.చిన్నప్ప రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, యోగివేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.పద్మజ తదిత రులు ప్రశంగించారు. అలాగే కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గురువు చెప్పిన మార్గంలో నడిచి, ఉత్తమ విధ్యార్థులుగా, తమ తల్లి దండ్రుల ఆశయాలకు అణుగుణంగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# అమర్నాథ్ యాదవ్‌కు అభినందన వెల్లువ

### పండుగల మారిన టిడిపి కార్యాలయం





**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో అమర్నాథ్ యాదవ్‌కు ఘన సన్మానం నిర్వహించారు. నాయకులు, కార్య కర్తల మధ్య పండుగ వాతావరణం లో సందడిగా అభినందన వెల్లువ నెలకొంది. పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నికైన గడ్డం అమర్నాథ్ యాదవ్, మరియూ ఎపి ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా నియమితులైన అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి ఇద్దరినీ ఘనంగా తుంగ భద్ర ప్రాజెక్ట్‌హై లెవెల్ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పులివెందుల జడ్పీ టీసీ మారెడ్డి లతారెడ్డి, లింగాల మండల టీడీపీ ఇన్‌చార్జ్ విశ్వనాథ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్, టీడీపీ నాయకుడు ఓబుల్ రెడ్డి, అలాగే పలు కూటమి నాయ కులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా సన్మానించిడం జరి గింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రాంతానికి అభివృద్ధి పంథాలో ఒక కొత్త దశను తీసుకొచ్చే విధంగా ఈ ఎన్నికలు జరిగాయి. గడ్డం అమర్నాథ్ యాదవ్ రైతుల సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందిస్తారు. ఆయన చైర్మన్‌గా ఎన్నిక కావడం రైతాం గానికి పెద్ద విజయమే" అన్నారు. అనంతరం జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో తెలుగుదేశం కూటమి క్రమంగా బలపడు తోంది. ప్రజలు మార్పు కోరుతున్నారు. ఈ ఇద్దరు నాయకులు ఆ మార్పుకు ప్రతీకలుగా నిలుస్తారు" అని అన్నారు. లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కేడర్ కష్టపడి సాధించిన విజయమే ఇది. భవిష్యత్తులో కూడా కూటమి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది" అన్నారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి, "రాష్ట్రంలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి శక్తి మరింతగా పెరుగుతుంది. మంగళగిరి నుండి రాష్ట్రం దాకా సైకిల్ గర్జన వినిపించ బోతుంది. ఈ ఇద్దరు నాయకులు ఆ గర్జనలో ముందుండాలి" అన్నారు. పుష్పగిరి ఓబుల్ రెడ్డి "విద్య, సంక్షేమ రంగాల్లో అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి అను భవం ప్రభుత్వ పథకాలు మరింత పారదర్శకంగా ఉండేలా చేస్తుంది" అన్నా రు. అనంతరం ఎపి ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ "ఇంత పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు సన్మానం చేయడం నాకు గర్వకారణం. నాపై ఉంచిన విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ "రైతాంగ సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత. కూటమి నాయకులందరికి, కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్త లు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నంది మండలంలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్:** మహమ్మద్‌ప్రవక్త 1500 జన్మదిన వేడుకలను నంది మండలం గ్రామంలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో వైఎస్ఆర్ కడప జిల్లా పెండ్లిమర్రి , కాంగ్రెస్‌లిమండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడు తూ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్రీస్తు శకం 570 సంవత్సరంలో సౌదీ అరేబియాలోని" మక్కా నగరంలో జన్మించారని ఈసం దర్భంగా మహొత్సవాన్ని,మౌలిద్"లేదాఈద్-ఎ-మిలాద్"అని కూడా పిలుస్తారు. ఇస్లామిక్ క్యాలెండర్ లోని 3 వ నెల,రబీ అల్-అవ్వల్ లో ఈ పండుగ పర్వదినం వస్తుందని ఆయన తెలిపారు. ఈ ఉత్సవ వేడుకలలో కమిటీ. సభ్యులు షేక్. మహబూబ్ పీరా.. షేక్. మస్తాన్ వలి.సయ్యద్ ,బాబా ఫక్రుద్దీన్. షేక్ మహబూబ్ బాషా, షేక్ మహబూ. పాల్గొన్నారు.

## సమాజంలో గురువు పాత్ర గొప్పది



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో గురువు పాత్ర ఎంతో గొప్పదని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సి. వీరారెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన దువ్వూరులో విశ్రాంత తెలుగు లెక్చలర్ కొండయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు ఖాజావలి లను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయ బృందం. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం నేర్పుతూ చక్కటి విలువలను భోదించిన గురువులు కొండయ్య, ఖాజావలి, ప్రతి ఒక్క విద్యార్థి గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు విద్య నేర్పిన గురువును గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలో పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురువు లేని విద్య గుడ్డి విద్య అని పెద్దలు ఊరికే అనలేదని గుర్తు చేశారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య,రమేష్, రవి కుమార్ రెడ్డి, నాగరాజ్, సుభాన్, ఖదీర్ , ఈశ్వర్, భాస్కర్, షాకీర్, శంకర్, అంజాద్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణిని సన్మానించిన తుంగా రమణయ్య



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో రెండవ విజేతగా నిలిచిన చిన్నారి ఆర్. రెడ్డి పద్మిని ని కడప విశ్వప్రగతి చిట్ ఫండ్ కార్యాలయంలో శుక్రవారం కడప జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్య అభినందించా రు. అనంతరం శాలువతో సత్కరించి, మహాగణపతి స్వామివారి మెమొంటోను అందజేశారు.అలాగే రూ.5 వేలు ప్రోత్సాహం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ,యువకులు, చిన్నారులు క్రీడారంగంలో మరింతగా రాణించాలని సూచించారు. అటువంటి వారిని తల్లిదండ్రులు ముందుకు వెళ్లేలా ప్రోత్సాహం అందించాలన్నారు. క్రీడ రంగంలో రాణించే వారికి మా సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించే వారిలో జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాకు స్ఫూర్తి అని తుంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పద్మిని తండ్రి ఆర్.బాలాజీ, కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పండ్రా రంజిత్ కుమార్, తిరుమల శెట్టి సిద్ధార్థ్, గాజులపల్లి శేషాద్రి, తుంగ శ్రీను పాల్గొన్నారు.

## పంజాబ్ ప్రజలకు సహాయం అందించాలి

### సజ్జాద నషీన్ సయ్యద్ షా ఇలియాస్ బాష ఖాద్రి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** సర్వమానవాళి శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేసి సన్మార్గం చూపిన కారుణ్యమూర్తి, కారణజన్ముడు విశ్వప్రవక్త మహమ్మద్ (స.అ. స) జన్మ దిన వేడుకల సందర్భంగా ఆస్థాన ఏ హాజరత్ సయ్యద్ షా గౌస్ శర్మద్ ఖాద్రి (ర.అ.) పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాష ఖాద్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో కులాలు,మతాలకు అతీతంగా సహొదర భావంతో మెలగాలని ఆకాక్షించారు.అలాగే పంజాబ్ రాష్ట్రం లో వరదలు అల్లకల్లోలం సృష్టించాయన్నారు.వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారన్నారు. కోట్లాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు.ఇప్పటికే ఎందరో సహాయ సహకారాలు అందిస్తున్నారని,ఇంకా చాలా మంది ముందుకు వచ్చి పంజాబ్ ప్రజలకు సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని వారు పిలుపు నిచ్చారు.

## సర్వేపల్లిని స్ఫూర్తిగా తీసుకోవాలి-ఎంఈఓ రామాంజనేయరెడ్డి

### మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎంఈఓ రామాంజనేయరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గౌతమ్ హై స్కూల్ పాఠశాలలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఎర్రగుంట్ల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం పురష్కరించుకొని డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే అగ్రస్థానం అని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి భారతదేశానికి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన అరుదైన వ్యక్తి అని కొనియాడారు. నేటి విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకునే ఉన్నత శిఖరాలకు చేరాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఈఓ రామాంజనేయరెడ్డి ఉపాధ్యాయులు సుధాకర్ ఓబులయ్య రామాం జనేయులు రామ సుబ్బారెడ్డి లను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, మేడ రమేష్ బాబు, మల్లికా ర్జున రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాఘవరెడ్డి, ఉపేంద్ర రెడ్డి, భాస్కర్, సురేష్, సాంబ శివరెడ్డి, కత్తి ప్రతాప్ రెడ్డి, తోట శ్రీనివాసుల రెడ్డి, శ్రీరాములు, రామ సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి లతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# 7వ తారీకు సంపూర్ణ చంద్ర గ్రహణం



కడప, మేజర్‌న్యూస్ : 07వ తేదీ ఆదివారం రాత్రి భాద్రపద పూర్ణిమా ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించును. ఇది రాహు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం. కుంభరాశిలో శతభిషం మరియు పూర్వాభాద్ర నక్షత్రాలలో ఇది సంభవించును కావున కుంభరాశివారు దీనిని వీక్షించగూడదు. గ్రహణ స్పర్శకాలం రాత్రి 9-50 మొదలవుతుందని, గ్రహణ మధ్యకాలం రాత్రి గం. 11-41 ఉంటుందని, గ్రహణ మోక్షకాలం రాత్రి గం. 1-31, ఆద్యంత పుణ్యకాలం గం. 3ః41 ని.లు ఉంటుందని, చంద్ర గ్రహణ కారణంగా ఆల యాలు మూసివేస్తునట్లు జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీ గంజి మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. 7వ తారీకు మధ్యాహ్నం 3-30. ని నుం డి కవాట భందనం చేయనునట్టు తెలిపారు 8వ తారీకు ఉదయం ఆలయ శుద్ద సంప్రోక్షణ చేసి భక్తులకు దర్శనం ఉంటుందని రాజరాజేశ్వరి దేవి దేవ స్థానం ప్రధానార్చకులు పిడతల. గోపాలకృష్ణ శర్మ తెలిపారు.

## భగత్ సింగ్ నగర్‌లోనే రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక యర్రముక్కపల్లి సమీపంలో ఉన్న తారాస్ కేఫ్ లో భగత్ సింగ్ నగర్ అభివృద్ధి వేదిక అధ్యక్షులు యం. పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీను లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా భగత్ సింగ్ నగర్ ప్రజలు బాలాజీ నగర్ లో ఉన్న 93వ రేషన్ షాప్ దగరికి వచ్చి ప్రతి నెల తీసుకోవాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు 45 వ డివిజన్ పరిధిలో ఉన్న భగత్ సింగ్ నగర్ లో దాదాపుగా 600 కుటుం బాలకు పైగా నివాసాలు ఉన్న ప్రాంతం స్టోర్లో తంబు పడకపోయినా, డీలర్ లేక పోయినా ఇతర సాంకేతికపరమైనటువంటి సమస్యలు తలెత్తినప్పుడు భగత్ సింగ్ నగర్ నుండి బాలాజీ నగర్ కు రావాలి అంటే దాదాపుగా రెండు కిలో మీటర్లు పైబడి దూరం ఉందన్నారు పేద ప్రజలు రాకపోకలకు ఆర్థికంగా ఇబ్బం ది పడే పరిస్థితి ఉన్న నేపథ్యంలో భగత్ సింగ్ నగర్ లోనే రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా కడప నగరంలో భారీ ర్యాలీ




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** మిలాద్ ఉన్ నబి మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదిన వేడుకల సందర్భంగా నగరంలోని అగాడిలో ఉన్న ఇనాయత్ ఖాన్ తలీం నుండి ఆంధ్రప్రదేశ్ మార్కజీ మిలాద్ జూలీస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ టిప్పు సుల్తాన్ సర్కిల్ చిలకల బావి, వన్ టౌన్ సర్కిల్, గోకుల్ సర్కిల్, సెవెన్ రోడ్స్ , పాత బస్టాండ్ , మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న అమీన్ షా సున్ని ఫకీరా వద్దకు చేరుకుంది ఈ ర్యాలీలో వివిధ పార్టీలకు చెందిన ముస్లిం నాయకులు మత పెద్దలు యువకులు పిల్లలు పాల్గొన్నారు అనంతరం అక్కడ రక్తదాన శిబిరం నిర్వహించారు పెద్ద సంఖ్యలో యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జులుస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆ మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా నగరం లో ర్యాలీలు అన్నదాన కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.

## విశ్రాంత ఈవో రాఘవరెడ్డి మృతి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో నివాసముంటున్న దేవాదాయ శాఖ విశ్రాంత ఈవో వీర రాఘవరెడ్డి మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్న రాఘవరెడ్డిని పది రోజుల క్రితంహైదరాబాదు లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పిం చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించ డంతో శుక్రవారం 10 గంటల ప్రాంతంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస వదలారు. రాఘ వరెడ్డి మృతి పట్ల బంధువులు, మిత్రులు ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

# పులివెందులలోని పలు సమస్యలపై కమిషనర్‌కు వినతి

### పులివెందులకు నిధులు వెంటనే కేటాయించాలి
### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీలో పలు సమస్యలు తీష్ట వేశాయని, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్ చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌కు ఆయన కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో పలు సమ స్యలు కృష్ణవేషాయని ఒకపక్క డ్రైనేజీ, వీధిలైట్ల కొరత ఎక్కువగా ఉంద న్నారు. వీధులలో కుక్కలు ,ఆవుల బెడద ఎక్కువగా ఉందని ఆవులను గోశా లకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పట్టణ ములో నీటి సమస్య ఎక్కువగా ఉందని కొన్ని వార్డులలో రెండు మూడు రోజులకు ఒకసారి వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ మున్సిపాలిటీకి సంబంధించి 26 కోట్ల రూపాయలకు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో కలెక్టర్కు పంపించడం జరిగిందన్నారు. నిధులు వచ్చిన వెంటనే పనులన్నీ పూర్తవుతా యన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పులివెందుల మండల ఉపాధ్యక్షులు భోనాలా ఖాదర్ ,నాగరాజు, వినయ్, ఆదిల్, ఫయాజ్‌లు పాల్గొన్నారు.

# సమాజంలో గురువు పాత్ర గొప్పది

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** సమాజంలో గురువు పాత్ర ఎంతో గొప్పదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక శారద విద్యామందిర్ లో దివంగత కరెస్పాండెంట్ రాధామాధవ్ శర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, చక్కటి విలువలను రాధామాధవ్ శర్మ బోధించారన్నారు. తమకు విద్యని నేర్పిన ఉపాధ్యా యులను ప్రతి విద్యార్థి గౌరవించాలన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిం చాలని ప్రస్తుత కరస్పాండెంట్ ప్రదీప్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సలీం, సుమన్, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చక్ర సహిత అమ్మవారికి విశేష పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలఆలయంలో శు క్రవారం పురస్క రించుకొని అమ్మ వారికి విశేష పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వ ర్యంలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా శుక్రవారం శ్రావణ మాస పురస్కరిం చుకొని తెల్లవారు జామున నుండి అమ్మ వారికి పంచా మృతాభిషేకం, సహ స్రనామార్చన, లలిత సహ స్రనామం, గాయత్రి మంత్రో చ్ఛరణం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల మధు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శు క్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహ కులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని అన్ని గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వ అధికారులు మరియు డాక్టర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులతో , విష జ్వరాలతో మండలంలోని అన్ని గ్రామాల్లోని చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వ అధికారులు మరియు డాక్టర్లు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. 104 వాహనం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నా అది కేవలం పంచాయితీ హెడ్క్వార్టర్ లో మాత్రమే ఉంటు న్నారని అలా కాకుండా ప్రతి గ్రామంలో నెలలో ఒకరోజు ఉచిత మెడికల్ క్యాం పులు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా రక్త పరీక్షలు చేసి ప్రజలు సహకరిం చాలని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య కార్మికుల చేత గ్రామాలలో మురికి ఉన్న ప్రతి చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించి దోమలు రాకుండా చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ డాక్టర్లు హాస్పిటల్ కి మాత్రమే పరిమితం అవుతున్నారని అలాకాకుండా ప్రతినెల ఒక గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పా టు చేసి అదేవిధంగా రోగాల పట్ల అవగాహన కల్పించి ప్రజలను రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ సుజన్ కుమార్ సురేంద్రలు పాల్గొన్నారు.

# ఐకాన్ విల్లాస్‌లో అక్రమాలకు పాల్పడిన గుత్తేదారుడుపై చర్యలు తీసుకోవాలి

### అక్రమాలలో గుత్తేదారునికి సహకరించిన అధికారులను విధుల నుంచి తొలగించాలి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఐకాన్ విల్లా అంతా అవినీతిమయంతో నిండినదని అనుమతులు లేకుండానే ఇంటి నిర్మాణాలు శరవేగంగా చేపడుతున్నారని, ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించలేదని, బ్రోచర్ లో ఇచ్చిన పార్కు, కమ్యూనిటీ హాలు, క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, జిమ్ము, విశాల మైన రోడ్లు మొదలైన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, 40, 30 అడుగులతో ఉండాల్సిన రోడ్లు 25, 15 అడుగులకే కుదించారని, విల్లాలో అపార్ట్మెంట్ కట్టడానికి కూడా సన్నహాలు చేస్తున్నారని, ఎవరైనా అడిగితే వారిని బెదిరిస్తూ వారిపై దౌర్జన్యానికి పాల్పడుతూ విల్లాలోని యజమానుఅందరిని భయభ్రాంతు లకు గురి చేస్తున్నారని గుత్తేదారుని అక్రమ ఆగడాలు అన్ని ఇన్ని కావని, చెప్పినదొకటి చేసినది ఒకటని ఆయన వివరించారు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక కమిటీని వేసి ఐకాన్ విల్లాస్ లో జరిగిన అక్రమాలను వెలికి తీయాలని, గుత్తేదారునికి సహకరించిన సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇందులో ఉన్న పంట కాలువల భూములను, దేవుడి భూములను గుత్తేదారుల చెర నుండి విడిపించాలని, అన్యాయాలకు అక్రమాలకు దౌర్జన్యానికి పాల్పడిన గుత్తేదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని ఆయన డిమాండ్ చేశారు, లేని పక్షాన విల్లాస్ లోని యజమానులను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనలో చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాష, కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీదేవి, రవి, చిన్న సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల లోని ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.సర్వేపల్లి గురించి ఉపాధ్యాయులు కూలంకుషంగా అనేక విషయాలు తెలిపారు. అనంతరం ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి గురువులకు మార్గదర్శకులు అని, సమాజంలో గురువు తర్వాత దైవానికి ప్రాధాన్యత నిచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య, భూపాలరెడ్డి, రామకృష్ణారెడ్డి, అన్వర్, మోహనరెడ్డి, సీతారామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, బ్రహ్మారెడ్డి లు పాల్గొన్నారు.

## ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బెంగళూరు కు చెందిన ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ కోరిజో ఎడ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ ఉద్యోగాలకు బీటెక్ అన్ని బ్రాంచ్ లు మరియు ఎంబీఏ ఫైనలియర్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో సిఎస్సీ నందు 12 మంది, ఈఈఈ లో 7 మంది, ఈసీఈ లో 6 మంది, సివిల్ నందు ఒకరు మరియు ఎంబీఏ నందు 7మంది మొత్తం 33 మంది ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి శిక్షణ అనంతరం ఏడాదికి 3 నుండి 4 లక్షల వేతనం ఇవ్వబడుతుందని టి. పి. ఓ. సునీల్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరెస్పాండ్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి మరియు హెచ్ఓడి లు ఎంపిక అయిన విద్యార్థులను అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల టీడీపీ కార్యాలయంలో శుక్రవారంసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారు. ఈ చెక్కులు అందించడం వల్ల చాలా కుటుంబాలు ఆర్థికంగా ఉపశమనం పొందుతాయిఅన్నారు. పులివెందుల ప్రాంతానికి మరింత నిధులు రప్పించి అభివృద్ధి చేయడం మా లక్ష్యంఅని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారం

### సర్వేపల్లి రాధాకృష్ణన్ బహుముఖ ప్రజ్ఞాశాలి



**వేంపల్లె మేజర్ న్యూస్:** భారతీయ సంస్కృతి గురువులకు విశిష్ట స్థానం కల్పించిందని, గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారానికి నిదర్శనం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మునీశ్వర్ రెడ్డి, శిరీష, గోపాల్ నాయక్, గోవర్ధన్ లను సన్మానించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ బహుముఖ ప్రజ్ఞాశాలి, గురువులకే గురువని, ఆయన జన్మదినం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని తులసిరెడ్డి అన్నారు.

**మిలాద్ ఉన్ నబీ...**

ముస్లిం సోదరీ సోదరులకు తులసిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ముహమ్మద్ ప్రవక్త సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన బోధనలు, జీవన విధానం స్ఫూర్తిదాయకమని, ఆదర్శనీయమని పేర్కొన్నారు.

## విద్యావేత్త డా.గునిశెట్టికి మానవత పురస్కారం



**కడప టౌన్, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ప్రముఖ విద్యావేత్త, విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ డా.గునిశెట్టి శ్రీనివాసులుకు ఉపాధ్యాయునిగా విద్యారంగంలోనే కాకుండా వివిధ సామాజిక రంగాల్లో ఆయన చేసిన సేవలను మానవత సంస్థ గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేశారు. మానవత ప్రతినిధులు అవటాల రామాంజులు రెడ్డి, రాటాల గోపీ, సాంబశివా రెడ్డి, సుబ్బరాయుడు, వైవీయూ డా.మధుసూదన రెడ్డి, సుబ్రమణ్యం, డా.నీలవేణి తదితరులు ఆయనను దుశ్శాలువ తో సన్మానించి మెమొంటో అందజేశారు. అలాగే నిన్న గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో ఇంటాక్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవంలో డా.గునిశెట్టిని కడప యంఎల్యే మాధవీరెడ్డి ,మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి లచే ఉత్తమ ఉపాధ్యాయునిగా సన్మానించడం గమనార్హం. గతంలో కూడా ఈయనకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక ఆవార్డులు లభించాయి. ఈసందర్భంగా ఆయన పనిచేస్తున్న ఎగువపల్లి జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్, సహచర ఉపాధ్యాయులు ఆవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

### వినూత్న రీతిలో నిరసన



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య, వాటర్ స్కీమ్ కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని ఏఐటియూసి నేత బాదుల్లా డిమాండ్ చేశారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఎదుట వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ ఇఓ లేనందున 15వ ఆర్థిక సంఘం నిధులు ఉన్నప్పటికీ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలతో సిబ్బందికి వేతనాలు ఇవ్వలేదని వాపోయారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టి సారించి జీతాలు ఇప్పించాలని కోరారు. ఏఐటియూసి నాయకులు బల్లారపు రామాంజీ, సుబ్బరాయుడు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హెచ్ఎం శివమునెమ్మ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పలు దిశానిర్దేశాలు చేశారు. అలాగే ఆంగ్లే ఉపాధ్యాయురాలు వాణి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ కార్యాలయానికి స్థలం మంజూరు చేయాలి

### ఎం.ఎల్.సీ రామచంద్రారెడ్డి



**కడప టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వపెన్షనర్స్ అందరు ప్రజలకు, ప్రభుత్వాలకు సంధాన కర్తలుగా ఉండి, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు అందించే వారధులని, రిటైర్డ్ అయిన తరువాత వారి బాగోగులు చూడవలసిన కనీసబాధ్యత ప్రభుత్వాలపైన ఉందని, పెన్షనర్లు ఏంతోకాలంగా ఇప్పుడున్న కార్యాలయం ప్రక్కన ఖాళీ గా ఉన్న మూడు సెంట్ల స్థలం మీటింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మాణం కొరకు కోరుతున్నా, న్యాయం జరగలేదని, మీరు వెంటనే స్పందించి వారి న్యాయమైన అభ్యర్థనను పరిష్కరించాలని కడప జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు, కడప డివిజన్ రెవెన్యూ అధికారి కి ఉపాధ్యాయ ఎం.ఎల్.సీ రామచంద్రారెడ్డి తెలిపారు. కడప ఆఫీసర్స్ క్లబ్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు హాజరైన అధికారులకు పెన్షనర్స్ సంఘ నాయకులు నాగముని రెడ్డి, సోమిరెడ్డి, సుబ్బనరసయ్య మున్నగు వారు పెన్షనర్స్ కార్యాలయ స్థల సమస్యను ఉపాధ్యాయ రామచంద్రారెడ్డి ద్వారా విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంత త్వరలో పెన్షనర్స్ స్థల సమస్య పరిష్కరిస్తామని డి ఆర్వో, ఆర్డిఓ లు హామీ ఇచ్చారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర కీలకం

### – డైరెక్టర్ కుమారస్వామిగుప్తా




**వేంపల్లె మేజర్‌న్యూస్:** గురువు, శిష్యుల సంబంధంతో పాటు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర ఎంతో కీలకమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శుక్రవారం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన కృషి, జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవికుమార్, ఎన్ఎస్ఎస్ అధికారిణి కోటేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల తర్వాత గురువులే ప్రముఖం

### ప్రిన్సిపాల్ నాగేంద్ర



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రతి వ్యక్తి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువులే ప్రముఖ పాత్ర పోషిస్తారని, మంచి-చెడు చెప్పి బతుకు బండిని లాగేందుకు అవసరమైన విషయాలు బోధిస్తారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.బాలకొండ గంగాధర్, రామకృష్ణ, సుధాకర్, నాగలక్ష్మిదేవి, మాధవరావు, రాజారెడ్డి, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



**పులివెందుల, మేజర్‌న్యూస్:** మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండాలని మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి ఎల్లప్పుడూ మార్గదర్శకాలు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సామరస్యాన్ని నెలకొల్పడంలో ప్రవక్త సూత్రాలు నేటికీ స్ఫూర్తిదాయకం. ఈ పవిత్ర మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌఖ్యం, సంతోషం నిండాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.

## కలసపాడు సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో స్వర్గీయ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కరెస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గురువుల పట్ల గౌరవం భక్తి భావం ప్రతి ఒక విద్యార్థి కలిగి ఉండాలన్నారు. అలనాడు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న డాక్టర్, సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ట్రాన్స్ఫర్ వచ్చి వెళుతున్నప్పుడు విద్యార్థులందరూ కలసి భక్తి శ్రద్ధలతో ఆయన పల్లకిని మోసారు. అలాగే నేటి సమాజంలో ఉన్న విద్యార్థులు కూడా మంచి క్రమశిక్షణ కలిగి ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి ఒక్క పాఠాన్ని అందులో ఉన్న మంచిని స్వీకరించి రానున్న భావితరాలకు స్ఫూర్తిగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను చేశారు. అనంతరం గురువులకు చక్కటి ఆత్మీయ భోజనమును సమకూర్చి బహుమతులతో ఇంటికి పంపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌యు 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజయవాడ కేంద్రంగా సెప్టెంబర్ 12,13, 14 తేది లలో జరుతున్న రేవల్యూషనరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) 10 వ రాష్ట్ర మహాసభ లు జయప్రదం చేయాలని విజయవాడ కృష్ణలంక లో ఉన్న స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్బంగా అందరికీ విద్య వైద్యము ఉపాధి లక్ష్యంగా ఆర్ఎస్‌యు పోరాటం చేస్తా ఉందని, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ, ప్రైవేటు కార్పొరేట్ విద్యారంగానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసిన మా సంఘం 10 వ రాష్ట్ర మహాసభలలో అన్ని జిల్లాల నుంచి వస్తున్న ప్రతినిధులతో జిల్లాల వారీగా అన్ని ప్రభుత్వ రంగ అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమం ప్రకటిస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ రంగము ప్రధానంగా గురుకుల పాఠశాలలో కస్తూరిబా పాఠశాలలో సంక్షేమ హాస్టల్ లో పరిరక్షణలో లోపం ఉందని, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు చదువుతున్న ఈ రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంక్షేమ హాస్టల్ లో సమస్యలతో నిండిపోయి ఉన్నాయని, రెండు మూడు హాస్టలకు ఒకే వార్డన్ ను సహాయ అధికారులు లేకపోవడం సకాలంలో మెస్ చార్చీలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని కొన్ని సంక్షేమ హాస్టల్లో కు మౌలిక సదుపాయాలు కూడా లేకపోవడంతో విద్యార్థులు బాగా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వము ప్రభుత్వ రంగ విద్యాసంస్థల పరిరక్షణకు ప్రత్యేకమైన చట్టం తెచ్చి ప్రభుత్వ రంగాన్ని కాపాడేందుకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి పేద మధ్యతరగతి విద్యార్థులకు తోడుగా నిలచాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంపై జీఎస్టీ రద్దు

### బాణసంచా పేల్చి హర్షం వ్యక్తం చేసిన ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** కేంద్రప్రభుత్వం సెప్టెంబర్ 3, 2025న జరిగిన జిఎస్టి కౌన్సిల్ 56వ సమావేశంలో వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై 18% జీఎస్టీ రద్దు చేయడం పట్ల ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట టపాసులు పేల్చి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సెప్టెంబర్ 22, 2025 నుండి జిఎస్టి 18% నుండి 0%కి తగ్గుతుందని ప్రకటించారని అన్నారు. రెండు దశాబ్దాలుగా ఏఐఐఈఏ నాయకత్వంలో తాము చేసిన అవిరామ ప్రచారం, కూడగట్టిన ప్రజల మద్దతు ఈ విజయానికి కారణమని ఆయన అన్నారు. జిఎస్టి కంటే ముందుగానే, 2004-05 నుండి జీవిత బీమాపై సర్వీస్ టాక్స్ విధించారని, తర్వాత దీనిని జీఎస్టీ గా మార్చారని ఆయన అన్నారు. తమ యూనియన్ కేంద్ర నాయకత్వం కేంద్ర ఆర్థిక మంత్రులు అరుణ్ జైట్లీ, నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ సభ్యులకు వివిధ సందర్భాల్లో పలుమార్లు జీఎస్టీ రద్దు చేయాలని లేఖలు రాసింది అన్నారు. పలు మార్లు వందల మంది ఎంపీలను కలిసి జీఎస్టీ భారం బీమా వ్యాప్తికి ఎలా ఆటంకమో తమ వివరించినట్లు ఆయన తెలిపారు. 2024 లో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 400 మంది అభ్యర్థులను కలిసి అభ్యర్థులను కలిసి జిఎస్టి రద్దును మేనిఫెస్టోలో చేర్చమని కోరామని అన్నారు. 2024 లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జీఎస్టీ రద్దు చేయాలన్న తమ డిమాండ్ కు మద్దతు ఇచ్చారని అన్నారు. చివరకు సెప్టెంబర్ 3, 2025న జిఎస్టి కౌన్సిల్ జీవిత, ఆరోగ్య ప్రీమియంలపై జిఎస్టి రద్దు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. జీఎస్టీ రద్దు నిర్ణయాన్ని తమ స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ టపాసుల కాల్చుడు కార్యక్రమంలో యూనియన్ నాయకులు అవధానం శ్రీనివాస్, అక్బర్ బాషా, రాజు, వారిజాతమ్మ, పర్వీన్, రత్న కిషోర్, చిన్నయ్య, సాదక్, శీను, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయంగా శ్రీ రంగనాథుని కల్యాణోత్సవం

### ప్రత్యేక పూజలో వైయస్ మనోహర్ రెడ్డి





**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో స్వామివారి నూలు పూజా పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయంలో శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణరాజేష్ శర్మ నేతృత్వంలో భక్తులు చల్లా వంశీయుల సహకారంతో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ రంగనాథ స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాల నడుమ భక్త జన సందోహంతో వేద మంత్రోచ్చారణతో కమనీయంగా స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, పెద్దిరాజు, తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ చైర్మన్ సుధీర్ రెడ్డి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కళ్యాణ అనంతరం చల్లా వంశీయుల సౌజన్యంతో వేల మందికి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఆలయ ఈఓ వెంకటరమణ మాట్లాడుతూ గత నెల 28వ తేది నుండి ఈ నెల 5వ తేది ఈ ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయని తెలిపారు. ప్రతిరోజు ఉదయం స్వామివారికి అభిషేకాలు, ఆర్చన,నివేదన,మహా మంగళ హారతి,తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఉత్సవాల్లో ప్రతిరోజు వివిధ రకాల వాహనాలపై స్వామివారు దర్శనమిచ్చారని తెలిపారు. కల్యాణోత్సవంతో నూలుపూజ ఉత్సవాలు ఘనంగా ముగిశాయన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు, వాసవి ఆలయ ప్రధాన అర్చకులు సాయి భరద్వాజశర్మ,ఆలయ పాలక మండలి సభ్యులు కాంభోజి మల్లికార్జున, దశరథ రామిరెడ్డి, మాధవాచారి, మేడం దినేష్ కుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 8న బహిరంగసభ జయప్రదం కోసం కరపత్రాలు విడుదల



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు ఈనెల 8,9, 10 తేదీలలో కడప నగరంలో జరుగుతున్న నేపథ్యంలో 8వ తేదీన జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను పెద్ద ఎత్తున రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలంటూ శుక్రవారం బ్రహ్మంగారిమఠం సుందరయ్య భవన్ నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బహిరంగసభ జయప్రదం కోసం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోవిందు మండల నాయకులు సునీల్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమంలో కడప జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని జిల్లా సమగ్ర అభివృద్ధి సాగునీరు, త్రాగునీరు పేదలకు భూమి, ఇండ్ల స్థలాలు, కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం అనేక వీరోచిత పోరాటాలు నిర్వహించిందని జిల్లాలో 26వేల మందికి సాగుభూమి, ఇండ్ల స్థలాలు సాధించిందని నిరంతరం రైతులు గ్రామీణ పేదల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ సామాజిక న్యాయం, మతసామరస్యం, సంక్షేమ పథకాలు పేదలకు అందాలని పేదల పక్షాన నిలబడి పోరాడుతుందని ఈ క్రమంలో అనేక కేసులకు జైల్లకు సైతం వెనుకాడకుండా జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం అనేక పోరాటాలకు రూపకల్పన చేసిందని వారు తెలియజేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిందని చేస్తూనే ఉంటుందని వారు తెలిపారు ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8,9,10,వ తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు కడప నగరంలో నిర్వహించుకోను నేపథ్యంలో 8,వతేదిన కొత్త బస్టాండ్ దగ్గరలోని అంబేద్కర్ విగ్రహం నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి పాత బస్టాండ్ లోని పూలే విగ్రహం దగ్గర భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా ఏ,విజయ రాఘవన్ కేరళ లెఫ్ట్ ఫ్రంట్ నాయకులు మాజీ ఎంపీ. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు విక్రమ్ సింగ్, వ్యవసాయ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ (కేరళ) చంద్రన్, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కన్వీనర్ లలితా బాలన్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల, సుబ్బారావు వి,వెంకటేశ్వర్లు, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ శివనాగరాణి తదితరులు హాజరు కానున్నారని కావున మండలంలోని రైతులు వ్యవసాయ కార్మికులు బహిరంగ సభ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నరసింహులు, అరవింద్ లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నిస్తున్న కమిషనర్

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి ముఖ్య ఆదాయ వనరు ఎగ్జిబిషన్ అని, దీనికి సంబంధించి 2 నుండి 3 నెలల ముందు కౌన్సిల్ సమావేశంలో అజెండా ద్వారా ప్రవేశపెట్టి, కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత ఛైర్మన్ సూచన మేరకు టెండర్ కు పిలవాలని, ఎగ్జిబిషన్ గుత్తేదారు కూడా కనీసం 15 రోజుల ముందే అక్కడ పలు ఏర్పాట్లు చేసుకోవాల్సి వుంటుందని వివరించారు. కాగా ప్రస్తుత కమిషనర్ రవిచంద్రారెడ్డి కేవలం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచనల మేరకే ఆగస్టు నెలలో నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేశారని, అజెండా శుక్రవారం ఛైర్మన్ ఛాంబర్ కు చేరడం అతని నిబద్ధతకు నిదర్శనమని వ్యంగ్యంగా విమర్శించారు. కేవలం ఎగ్జిబిషన్ టెండర్ ను టిడిపి వారికి అందించాలనే కమిషనర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచనల మేరకే ఈ తతంగం జరిపారని ఆరోపించారు. ఆగష్టు నెలలో కౌన్సిల్ సమావేశంపై తాము అసిస్టెంట్ కమిషనర్ ను కూడా కోరామని, కమిషనర్ ఆయన పనిచేసే మున్సిపాలిటీ పరిధి దాటి వెళితే చైర్మెన్ కు తెలపాల్సి వుంటుందని, అలా చేయక పోగా ఛైర్మన్ ఫోన్ కాల్ కు కూడా సమాధానం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ విషయమై తాము కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, పాతకోట ముని వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# అన్నివర్గాల మద్దతుతోనే ప్రొద్దుటూరు జిల్లా సాధ్యం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అన్ని వర్గాల మద్దతు తోనే ప్రొద్దుటూరు జిల్లా సాధ్యమని ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి కన్వీనర్లు డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి, అడ్వకేట్ సివి సురేష్, ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి, ఎస్సార్ జనార్దన్ రెడ్డి, డి.భాస్కరరావు, శివారెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ బృందం ప్రొద్దుటూరు జిల్లా సాధన ఉద్యమంలో మద్దతును కోరుతూ ఎన్జీవో హెూమ్ లోను, స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ లోను, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ఆఫీసులోనూ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు మిగతా సభ్యులు పాల్గొని ప్రొద్దుటూరు జిల్లా సాధనకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని త్వరలో నిర్వహించబోయే అన్ని కార్యక్రమాల్లో తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో పట్టణ ప్రధాన కార్యదర్శి రామసుబ్బయ్య యాదవ్, పెన్సినర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దస్తగిరి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కాబోలు దేవేంద్రుడు తోపాటు ఇతర సభ్యులైన చెన్నారెడ్డి, కొత్తపల్లి శీను జిసి పుల్లయ్య మడక సంటెయ్య, ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'అంధ బంధు' డాక్టర్ పురుషోత్తమ రెడ్డి ఏడవ వర్ధంతి

### పురుషోత్తమరెడ్డి స్మారకార్థం దివ్యాంగులకు డాక్టర్ వింధ్య అన్నదానం
### వైయస్ కుటుంబ వినీలాకాశంలో వెలిగే ధ్రువతార పురుషోత్తమరెడ్డి
### ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ వెంకటేష్ నాయక్

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే దివంగత డాక్టర్ వైయస్ పురుషోత్తమరెడ్డి ఏడవ వర్ధంతిని పురస్కరించుకొని వికలాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ వెంకటేష్ నాయక్, బ్రదర్ రఘుకర్ తో కలిసి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం పురుషోత్తమరెడ్డి మనవరాలు కడపకు చెందిన ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ వింధ్య ఈసందర్భంగా దివ్యాంగులకు విందుభోజనం ఏర్పాటు చేశారులిఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ, సౌమ్యుడు, మృదుస్వభావిగా పేరు తెచ్చుకున్న పురుషోత్తమ రెడ్డి వైద్య సేవలోనే కాక, ప్రజాసేవలో కూడా, శాసనసభ్యునిగా రాజధానికి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తనదైన శైలిలో నిరాడంబరతను చాటుకున్నారని, 1991లో కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి 97 వేలకు పైగా భారీ మెజార్టీతో విజయం సాధించి , ఎమ్మెల్యేగా ఎన్నికై పులివెందుల బ్రాంచ్ కెనాల్ నిర్మాణానికి, నియోజకవర్గ పరిధిలోని 177 గ్రామాలకు మంచి నీటివసతి , పట్టణంలో మొదటి బైపాస్ రోడ్డు ఏర్పాటు , టిటిడి కళ్యాణ మండపం, బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటు, పట్టణంలో వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, రైతాంగ సమస్యల పరిష్కారం, తదితర సంక్షేమ



కార్యక్రమాలకు నాంది పలికారని, ఆయన భౌతికంగా మనమధ్య లేనప్పటికీ, ఎందరో అంధత్వంతో బాధపడుతూ, ఆయన ద్వారా చూపు ప్రసాదించబడిన వ్యక్తుల కళ్ళలో నిత్యం చిరంజీవిగా కలకాలం నిలిచి ఉంటారని, తన మరణాంతర%శీ% కూడా నేత్రదానం చేసి అమరజీవి గా నిలిచిపోయారని పేర్కొన్నారు. తరువాత దివ్యాంగులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్ నాయక్, పురుషోత్తమరెడ్డి కుటుంబ సన్నిహితులు బ్రదర్ రఘు కర్, వికలాంగులసంఘం నాయకులు రఘునాథరెడ్డి, ఆర్. వెంకటసుబ్బయ్య, శీలం సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వనాథరెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణ వాస్తవ్యులు కీ"శే" అనంతబోట్ల హరికృష్ణ శర్మ, శ్రీమతి జ్యోతిర్మయి గార్ల ఏకైక పుత్రుడు కౌశిక్ శర్మ మరియు కడప పట్టణానికి చెందిన నవ్యశ్రీ ల వివాహ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేడు రామలింగేశ్వర స్వామి ఆలయ కలశ పున: ప్రతిష్ఠ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో పెన్నానది తీరాన శ్రీ రామచంద్రుల వారిచే ప్రతిష్ఠితమైన శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఆలయ కలశ పున: ప్రతిష్ఠ మహెూత్సవం నిర్వహిస్తున్నామని ఏఓ శ్రీధర్, పాలక మండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి తెలిపారు. నేడు ఉదయం 8 గంటల నుండి దేవస్థానం మూలసన్నిధిలో విజ్ఞాపనం, మహా గణపతి పూజ, స్వస్తి వాచనం, రక్షాబంధనం, పంచగవ్యస్నపనం, శాంతిహెూమం, శాంతి కలశ స్థాపన, రుద్రహెూమం, పూర్ణాహుతి, శాంతి కలశాభిషేకం, అర్చన, మహా నైవేద్యం, మహా మంగళహారతి, మంత్ర పుష్పము, మహదాశీర్వచనం, ఉదయం 10.45 నుండి 12 లోపు విమాన శిఖర కలశ లఘు సంప్రోక్షణ జరుగుతుందని వివరించారు. అనంతరం తీర్థప్రసాద వినియోగం కలదని, కావున భక్తులు పాల్గొని పార్వతీ పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని సూచించారు.

# డీఈఓ శంషుద్దీన్‌ను సత్కరించిన ఉపాధ్యాయ శిష్య బృందం

### జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు ఉపాధ్యాయుడు
### ఉన్నతమైన సమాజం ఏర్పాటులో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైయస్సార్ జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ ను శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తన శిష్య బృందం ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో ని సింహాద్రిపురం మోడల్ ప్రైమరీ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు యాస్మిన్, కడప లో విధులు నిర్వహిస్తున్న సంగీత మరియు లతా కలిసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప డీఈవో కార్యాలయం నందు తమ గురువు , విద్యాశాఖ అధికారిఅయిన శంషుద్దీన్ ను కలిసి సత్కరించి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సంద ర్భంగా డిఇఓ మాట్లాడుతూ తన శిష్యులు సమాజంలో పవిత్రమైన ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నందుకు తనకు చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు మీరు అని అలాంటి వారిని స్మరించుకోవడంలోనూ మరియు అదే స్థానంలో నేడు మనం కొనసాగుతున్నామంటే గురువు చూపించిన మార్గమే మా జీవిత లక్ష్యాలను అందుకోవడంలో దోహదపడ్డాయని తెలియజేశారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో దివంగత పారిశ్రామికవేత్త, చవ్వా విజయ శేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని అంబకపల్లె గ్రామానికి చెందిన క్రిష్టిపాటి గంగిరెడ్డి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త చవ్వా దుశ్యంత రెడ్డి తండ్రి విజయ శేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వృద్ధులకు, అందులకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తానని ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలోని వీర నారాయణ స్వామి అందుల ఆశ్రమంలో అందులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొర్రా కేశవ, సాయి తదితరులు పాల్గొన్నారు.